తరంగాలు
జాతీయ దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
4 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 307
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఎస్బీ ఆర్గానిక్ ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం

తరంగాలు-హైదరాబాద్,

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ సమీపంలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతిచెందారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంపై సమీక్ష చేయగా.. రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేసి, మంటలు అదుపులోకి తీసుకురావాలని అగ్నిమాపక -మిగతా 2 లో



# వాటర్ పై దృష్టి పెట్టండి

- తెలంగాణ వ్యాప్తంగా రోడ్డెక్కుతున్న మహిళలు
- మంచినీటి బిందెలతో నిరసనలు
- గొంతెడుతున్నా పట్టించుకోని కాంగ్రెస్
- మిషన్ భగీరథ నిర్వహించడం చేతకావడం లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

తరంగాలు హైదరాబాద్

తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో గొంతు ఎండి మంచినీళ్ల మహాప్రభో అని అంటున్నారని, చుక్క నీటికోసం అల్లాడుతున్నారని చెప్పారు. మహిళలు బిందెలు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నీటికోసం అల్లాడాల్సిన పరిస్థితి తలెత్తలేదని వెల్లడించారు. ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానందతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాగునీళ్లు లేక ప్రజలు, సాగునీళ్లందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ వల్ల వచ్చిన కరువని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీళ్లు ఉన్నా వినియోగించడం ఈ ప్రభుత్వానికి చేతకవాడం లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ మీద కాకుండా వాటర్ ట్యాప్ మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. చేరికల కోసం పార్టీ గేట్లు ఎత్తడం కాదు.. రైతుల కోసం ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని ముఖ్యమంత్రికి సూచించారు. హైదరాబాద్‌లో నేడు ఎక్కడపడితే అక్కడ వాటర్ ట్యాంకర్లు కనిపిస్తున్నాయన్నారు. నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా సాగుతున్నదని విమర్శించారు. మూడు, నాలుగు రెట్లు అధికంగా చెల్లించి -మిగతా 2 లో

## ఎంపిగా గెలిపిస్తే ఢిల్లీలో మన వాణి వినిపిస్తా

-పేదల కోసం అంకితభావంతో పనిచేస్తా
-బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్‌పి



తరంగాలు-నాగర్‌కర్నూల్

ఎంపీగా అవకాశం కల్పిస్తే నాగర్‌కర్నూల్ వాణిని ఢిల్లీలో వినిపిస్తానని, పేద ప్రజల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసి చూపిస్తానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం వనపర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇంతకుముందు ఇక్కడి నుంచి ఎన్నికైన ఎంపీలంతా పార్లమెంట్లో -మిగతా 2 లో

## వందరోజుల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను వదలబోం
- బిఆర్ఎస్ గెలిస్తేనే అసెంబ్లీలో పోరాడగలం
- కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేక బిఆర్ఎస్‌కు గాలం
- కెసిఆర్ రాగానే భయంతో.. కాల్వల్లోకి నీళ్లు వదిలారు
- భువనగిరి పార్లమెంట్ సమీక్షలో హరీష్ రావు



తరంగాలు-యాదాద్రిభువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు పడగొట్టరని.. ఆ పార్టీలోని నేతల గ్రూప్ రాజకీయాలే పడగొడతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. బుధవారం భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గ సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ... వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి -మిగతా 2 లో

# రాహుల్ నామినేషన్

- తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్
- ప్రజాస్వామ్య పరిరిణలో కలిసి రావాలని రాహుల్ పిలుపు
- వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ





తరంగాలు తిరువనంతపురం

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడా లో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ -మిగతా 2 లో



## తీహార్ జైలు నుంచి సంజయ్ సింగ్ విడుదల

- ఆప్ నేతలంతా బయటకు వస్తారని ఆశాభావం

తరంగాలు న్యూఢిల్లీ

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. తేదీన సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన రిలీజయ్యారు. విడుదల అనంతరం.. సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. తమ పార్టీలోని అతిపెద్ద నాయకులు - అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ లు కూడా బయటకు వస్తారన్న నమ్మకం తనకుందాన్నారు. -మిగతా 2 లో

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు

తీర్పును నేడు ప్రకటించనున్న ధర్మాసనం



తరంగాలు న్యూఢిల్లీ,:

దిల్లీ మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ను ఈడీ అరెస్టు చేసింది. దీనిని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యాన్ని విచారించిన అనంతరం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ఓటు -మిగతా 2 లో

# రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు



- ప్రశాంతంగా ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు
- ఎన్నికల ప్రధానికారితో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

తరంగాలు హైదరాబాద్,

రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్వర్ కుమార్, డా. సుఖ్ బీర్ సింగ్ సంధు లతో కలసి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవీ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతి -మిగతా 2 లో

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల టామ్ అండ్ జెర్రీ గేమ్

-మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్
-ఫోన్ ట్యాపింగ్ సిబిఐకి అప్పగించాలని డిమాండి



తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# వాటర్ పై దృష్టి పెట్టండి

(మొదటి తరువాయి)



వాటర్ ట్యాంక్‌తో నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అందుకే కేసీఆర్ అంటే నీళ్లు, కాంగ్రెస్ అంటే కన్నీళ్లని తాము ఎప్పటినుంచో చెబుతున్నామని గుర్తుచేశారు. మిషన్ భగీరథను సక్రమంగా నిర్వహించడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని చెప్పారు. అబద్దాల పునాదులపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ధన వనరులను ఢిల్లీకి తరలిస్తున్న శ్రద్ధ జనవనరులను తరలించడంపై లేదన్నారు. ఇవాళ తాగునీళ్ల కోసం అడుక్కోవాల్సి దుస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. హైదరాబాద్‌లో మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చాయన్నారు. కాళేశ్వరంపై నోటికొచ్చినట్లు విషప్రచారం చేశారని, కేసీఆర్ జనగామ, సూర్యాపేట వెళ్లగానే అదే కాళేశ్వరం నుంచి జలాలను విడుదల చేశారని చెప్పారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి, మేడిగడ్డ మరమ్మతులు చేస్తే రైతులకు ఈ దుస్థితి ఉండేదా అని ప్రశ్నించారు. హరీశ్ రావు మల్లన్న సాగర్ నీటి కోసం అల్టిమేటం ఇస్తే వెంటనే విడుదల చేశారన్నారు. కాళేశ్వరం నీటిని కొండపోచమ్మ వరకు తీసుకురావచ్చని చెప్పారు. పుష్కలంగా నీళ్లుంటే ట్యాంకర్లు ఎందుకు కొనక్కోవాల్సి వచ్చిందన్నారు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కాంగ్రెస్ సాగునీళ్లవ్వడం లేదని ఆరోపించారు. నీళ్ల ట్యాంకర్లను ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రతో ప్రజల కనీస అవసరమైన తాగునీళ్లు ఇవ్వకుండా చేశారని విమర్శించారు. బెంగళూరులో నీటి వృథాకు జరిమానా విధించాలని అక్కడి ప్రభుత్వం అంటున్నదని, ఇక్కడ వంద రోజులుగా నీళ్లను ఎత్తిపోయకుండా ఉన్న ఈ ప్రభుత్వంపై ఏం జరిమానా విధించాలని ప్రశ్నించారు. తాము అధికారం నుంచి దిగిపోయేనాటికి ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీళ్లున్నాయని చెప్పారు. ప్రజల నుంచి ముక్కు పిండేలా బిల్లులు వసూలు చేయరాదని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి వివరాలు ఈ రోజే ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు. ఎలాంటి ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. అప్రతిష్టపాలు చేసేవారిపై లీగల్‌గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2011 నుంచి జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు అన్ని బయటపెట్టాలన్నారు. అప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఫోన్ ట్యాపింగ్ చేసింది ఇప్పుడున్న అధికారులేనని చెప్పారు. 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆంధ్ర సీఎం, తెలంగాణ ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా చెప్పారని తెలిపారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ మీద ఆధారాలు తీస్తే ఎవరి బొక్కలు ఏంటో తెలుస్తాయన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలో చేరి మళ్లీ పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. పార్టీ మారిన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై కచ్చితంగా కోర్టుకు వెళ్లామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక ఖాయమన్నారు. మందకృష్ణ మాదిగ కూడా ఇదే విషయం మాట్లాడారని చెప్పారు. ప్రతి భారతీయుడు పెరిగిన ముడి చమురు ధరల గురించి ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. క్రూడాయిల్ ధరలు 2014 నుంచి తగ్గాయని.. కానీ మన దేశంలో ఇదే దశాబ్దంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.35, రూ.40 చొప్పున పెరిగాయనిన్నారు. దీనికి ఎవరిని నిందించాలి? నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

# రాహుల్ నామినేషన్



(మొదటి తరువాయి)

ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకూ తాను, 'ఇండియా' కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్-యానిమల్ కాన్‌ఫ్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢిల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

# వందరోజుల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

(మొదటి తరువాయి)

మోసం చేశారని మండిపడ్డారు. మహాలక్ష్మి పేరుతో మహా మోసం చేశారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి 6 గ్యారెంటీలను అమలు చేసేలా పోరాడుతామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రైతులను పరామర్శించడానికి బయలుదేరగానే రేవంత్ భయపడి కాల్వలోకి నీళ్లు వదిలేలా అధికారులను ఆదేశించారని చెప్పారు. కాంగ్రెస్‌కి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు లేరని.. అందుకనే తమ పార్టీ నుంచి బలవంతంగా చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల తర్వాత కరెంట్ బిల్లు పెంచుతారని...అన్ని రకాల ఛార్జీలు పెరుగుతాయన్నారు. బీజేపీ పాలనలో అన్ని ధరలు పెంచారని ధ్వజమెత్తారు. బీజేపీ నేతలు అయోధ్య రామాలయం కట్టి , అక్షింతలు పంచి రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడు అందరికీ దేవుడని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలని చెప్పారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నలుగురు అభ్యర్థులు దానం నాగేందర్, కడియం కావ్య, పట్నం సునీత, రంజిత్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితమవుతారని అన్నారు. ఈ యాసంగిలో రైతుల ధాన్యాన్ని క్వింట రూ. 2500కు ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉన్నత కాలం బీఆర్ఎస్ ఉంటుందని చెప్పారు. ఈ కష్టకాలంలో తమ పార్టీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఏ నాయకులను వదిలిపెట్టమని.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా.. మళ్లీ పార్టీలోకి రానివ్వబోమని హరీష్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే లీకులే, ఫేక్ న్యూస్‌లు. పాలన గాలికొదిలేసి అక్రమ కేసులతో కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ సాకుతో హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మాట తప్పిందని ఆరోపించారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తాం అని మోసం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ మోసాలను గ్రామాల్లో విడమర్చి చెప్పాలన్నారు. క్యామ మల్లేష్ మాస్ లీడర్. భువనగిరిలో తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్వయానా రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అని ఎద్దేశా చేశారు. అసెంబ్లీలో కొట్లాడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు

# ఎంపిగా గెలిపిస్తే ఢిల్లీలో మన వాణి వినిపిస్తా

(మొదటి తరువాయి)

మౌనంగా ఉన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికి నష్టం కలుగుతుందన్నారు మల్లురవి, పోతుగంటి భరత్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వెయ్యి గురుకులాలను ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రశ్నించారు. గురుకులాల ద్వారా లక్షలాది మంది పేద విద్యార్థులు ప్రపంచ స్థాయిలో చదువుకొని ఉద్యోగాలు చేస్తు న్నారని గుర్తు చేశారు. తెలంగాణ గురుకులాల గురించి అమెరికాలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోనూ పాఠం ఉందంటే అది నాటి సీఎం కేసీఆర్ ప్రత్యేకత అన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దు.. అప్రమత్తంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సమస్యలపైన, సమాజం పట్ల పట్టు ఉన్న వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌నుగెలిపించాలని మాజీ



మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కాంక్షిస్తూ వనపర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఐపీఎస్ అధికారిగా ప్రవీణ్ కుమార్ ప్రజల కోరిక మేరకు పనిచేసి శభాష్ అనిపించుకున్నారు. బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలే ఇచ్చింది. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన బండారం బయటపడుతుందన్నారు. కేవలం 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అభాసు పాలయిందన్నారు. హామీల అమలు చేయలేక ఎన్నికల కోడ్ అంటూ మంత్రులు తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రెండు జాతీయ పార్టీలు ఉద్యమ నేత కేసీఆర్ పై దండెత్తుతున్నాయి. కేంద్రంలో అధికారం పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, భవిష్యత్ మనదేనని భరోసానిచ్చారు. పదేళ్లలో బీజేపీ పాలనలో రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోసపోతాం. రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ, రూ.4,000 పెన్షన్, తులం బంగారం ఇవ్వకపోయినా ప్రజలు అంగీకరించారు అంటారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలి. దీనిపైన ప్రతి గ్రామంలో చర్చ చేయాలన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల టామ్ అండ్ జెర్రీ గేమ్

(మొదటి తరువాయి)



ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్నే రేపుతోంది. దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కంటే ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తే మంచిదని బిజెపి సూచిస్తోంది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఎంపీ లక్ష్మణ్...' ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లోనే కాకుండా అంతకు ముందు జరిగిన ఉపఎన్నికల్లో కూడా ట్యాపింగ్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. అన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేయకుండా కావాల్సిన వాళ్లను తప్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. నిందితుల అందరిపై ఒకే విధంగా దృష్టి పెట్టడం లేదు. అందుకే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మేం కోరుతున్నాం. టామ్ అండ్ జెర్రీ మాదిరిగా కొట్టకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ÷ట్‌పై ప్రజలకు నమ్మకం లేదన్నారు. రేవంత్ రెడ్డికి ఈ కేసుపై చిత్త శుద్ధి ఉంటే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చాలా ఆరోపణలు చేసిందని దేనిపై కూడా ఇంత వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికల కోసం ఇరుపార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

# రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు

(మొదటి తరువాయి)

యుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ తో సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు, తెలంగాణా కు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని, 154 చెక్ పోస్టులు తెరిచామని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాలతో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ. 69 .66 కోట్లను స్వాధీన పర్చుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన మద్యం, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ స్వాధీన పర్చుకున్నామని వివరించారు. రాష్ట్రానికి 60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నాయని వివరించారు. మర్చి 16 వతేదీ నుండి ఇప్పటి వరకు 6022 మందిని బైండ్ ఓవర్ చేశామని తెలియచేసారు.

# ఎస్బీ ఆర్గానిక్ ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు సూచించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల

(మొదటి తరువాయి)




వేయకముందే ఆప్ పార్టీని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాదించారు. కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన కేసు అని కోర్టుకు తెలిపారు. అరెస్టు కారణంగా ఆయన లోక్‌సభ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేరని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఈడీ తరఫున ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశారని కోర్టుకు చెప్పారు. లిక్కర్ కేసులో డబ్బుకు సంబంధించి న వ్యవహారాన్ని గుర్తించామని హవాలా ద్వారా వందకోట్ల రూపాయలు ఆప్ పార్టీకి అందాయని చెప్పారు. వాటిని గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారన్నారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్ని నిర్ణయాలు ఆయనే తీసుకుంటారని, ఆప్ మీడియా ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ లిక్కర్ కేసులో కీలకపాత్ర వహించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలుకు తరలించారు. ఘటనపై ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఆయనను జైల్లో పెట్టారని ఆరోపించారు. ఈ నియంతృత్వ పాలనకు దేశ ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే బీజేపీ, ఈడీల లక్ష్యమనే విషయం అర్థమైందన్నా÷ర్ అయ్యారు

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామ మాజీ ఎంపిటిసి బర్ల బాబు తల్లి బర్ల యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు ,విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కట్ట వెంకటమ్మ మరణించడంతో ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, అనిమి రెడ్డి కృష్ణరెడ్డి, చింత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఝూన్సి రాజేందర్ రెడ్డి పరామర్శ





**తరంగాలు ప్రతినిధి/తొర్రూరు**
వివిధ కారణాలతో ఆరోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధితులను బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు .తొర్రురు పట్టణ కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త మాశెట్టి రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం పెద్దవంగర మండలం రెడ్డికుంటా తండా కి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ శంకర్ అనారోగ్యంతో బాధపడుతు చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు.కార్యకర్తలతో కలిసి ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి , ఆరోగ్య పరిస్తితి తెలుసుకుని,తగు సూచనలు చేశారు.అదే తాండకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ బుచ్చిరాము పక్షవాతం తో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

# రాజస్థాన్ కోటా మోషన్ కాలేజీలో బ్రిడ్జ్ కోర్స్

**-10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం**
**-ఏప్రిల్ 5 నుండి 35 రోజుల పాటు పూర్తిగా ఉచితం**
**-నిష్ణాతులైన రాజస్థాన్ కోటా అధ్యాపక బృందంచే బోధన**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ,నీట్ కాలేజీ ఆధ్వర్యంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం 35 రోజుల బ్రిడ్జ్ కోర్స్ ఈ నెల 5వ తేది నుండి పూర్తి ఉచితంగా ఇవ్వనున్నట్లు మోషన్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ కోర్స్ లకు సంబంధించిన బేసిక్స్,కెరియర్ గైడెన్స్ కు సంబందించిన విషయాలు ఐఐటీ, మెడికల్ కోర్స్ లో నిష్ణాతులైన రాజస్థాన్ కోటా అధ్యాపక బృందంచే బోధించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ బ్రిడ్జ్ కోర్స్ ఈ నెల 5వ తేది ఉదయం 8 గంటల నుండి 1 గంటల వరకు హన్మకొండ, నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జ్ కోర్స్ లో చేరదలచిన విద్యార్థులు ఈ క్రింద సెల్ నెంబర్లకు 9703000850,51,52 ఫోన్ చేసి గాని హన్మకొండ,నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ,నీట్ ఇన్స్టిట్యూట్ నందు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని చైర్మన్ తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఎస్ పి పార్టీ మహిళా కన్వీనర్ పోతునూరి మౌనిక

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కీర్తి నగర్ కు చెందిన పోతునూరి మౌనిక మరియు సుమారు 50 మందికి పైగా మహిళలతో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే వీరందరూ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ కి చెందిన పరకాల అసెంబ్లీ మహిళా కన్వీనర్ పోతునూరి మౌనిక ఆధ్వర్యంలో 16వ డివిజన్ కు సంబంధించిన మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరటం చాలా సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ముఖ్య ప్రాధాన్యత



ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో మహిళలను కించపరుస్తూ, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, వాళ్లకు నచ్చిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల వ్యవదిలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేరడం సంతోషం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఒంటెద్దు పోకడలు నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి చాలా కొమరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ16వ డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్ కుమార్,హుజూర్ పాషా, సుధాకర్, సారయ్య, రుద్ర ప్రసాద్, కృష్ణంరాజు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



**తరంగాలు ప్రతినిధి/ఐనవోలు**
ఐనవోలు మండలం ములకలగూడెం గ్రామానికి చెందిన గండి రుద్రయ్య గౌడ్ వడదెబ్బ తగిలి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి రుద్రయ్య గౌడ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాంనగర్ గ్రామానికి చెందిన వడ్లకొండ యాదగిరి ఇటీవల తాడి చెట్టు పై నుంచి కింద పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ములకలగూడెం మరియు రాంనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లబోతుల లింగరాజు, బొమ్మినేని బుచ్చిరెడ్డి, రాకేష్ రెడ్డి, జొన్న దూడయ్య, సాంబరాజు, వీరేష్, సంతోష్ కొనకటి మోహన్, మండల యూత్ నాయకులు పిడుగు దయాకర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల లింగరాజు, ఉపాధ్యక్షుడు కుసుంబ కోటి, గ్రామ సీనియర్ నాయకులు మంచాల రాజు, జెట్టి సదానందం, జెట్టి శీను, మల్లయ్య, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్ తో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొమ్మగోని ప్రభాకర్, అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, చింత ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

**-అడవుల్లో మంటలు చెలరేగకుండా చర్యలు**
**-ముందస్తు హెచ్చరిక చేసిన అధికారులు**



**తరంగాలు-ఆదిలాబాద్,**
వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమాదాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటనలపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు. ఆ తర్వాత మండల నివేదికలను డీఆర్వోకు సమర్పించాలని ఆదేశించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-తొర్రూర్ ఎస్ఐ కూచిపూడి జగదీష్**



**తరంగాలు న్యూస్ తొర్రూర్....**
ప్రపంచీకరణ టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో అదే స్థాయిలో సైబర్ నేరాలు రోజుకు పెరిగిపోతున్నాయని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ బోలగాని. రాములు అధ్యక్షతన నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సెల్ ఫోన్ ఇంటర్నెట్ వాట్సాప్ లో అపరిచిత వ్యక్తులు పంపే లింకులకు రెస్పాండ్ కావద్దన్నారు. ఆన్లైన్లో ఉద్యోగాలు కల్పిస్తాం తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బులు ఇస్తాం అంటూ చేసే మోసపూరిత ప్రకటనలకు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు బ్యాంకు ఆధార్ ఇతర సమాచారాలను అందించవద్దన్నారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతాలో లావా దేవి లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్లైన్ మోసంలో నగదు కోల్పోతే 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే తిరిగి డబ్బులు రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత సెల్ ఫోను, ఇంటర్నెట్ వంటి వ్యాపకాలను పక్కనపెట్టి కేవలం చదువుకునే దృష్టి సారించాలన్నారు. టెక్నాలజీ చెడు కంటే మంచికి ఎక్కువగా ఉపయోగించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ ఏవి రమణ, అధ్యాపకులు డాక్టర్ సునీల్ తోపాటు పోలీసు సిబ్బంది కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కడియం కావ్య కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు కొండ్ర ఎల్లయ్య



**తరంగాలు/ మహబూబాబాద్**
వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య శ్రీహరి గార్లను కలిసి ఒకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన దళిత రత్న కొండ్ర ఎల్లయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి హనుమకొండలో కడియం శ్రీహరి గారి నివాసంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధర్వంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య మరియు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గార్లను మర్యాదపూర్వకంగా కలిసి వారి నివాసంలో బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ ఎల్లయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా వారు చేసిన సేవలు వారి కూతురు అయినటువంటి కడియం కావ్య కూడా పలు సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు సంపాదించుకున్నందుకు నా వారి గెలుపు సునయాసంగా ఉంటుందని దిమా వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్,రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు పందు ల సంజీవ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు.

## ఈవ్ టీజింగ్,గుడ్ టచ్
# బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి

**-షీ టీం అవరెన్స్ పోగ్రామ్ ఎస్సై కంచి విద్యాసాగర్**






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
నేరాలు,అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని,జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ -ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కంచి విద్యాసాగర్ అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా చైతన్య డీమూడ్ టూ బి యూని వర్సిటీ లో హన్మకొండ విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరు గుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలి. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని ,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257 , సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైత్యన డిమూడ్ టూ బి యూనివర్సిటీ కాలేజి డైరెక్టర్ డాక్టర్ పురుషోత్తమ రెడ్డి , డాక్టర్ దామోదర్ రిజిస్ట్రార్ డాక్టర్ రవీందర్, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత యూనివర్సిటీ ఫ్యాకల్టీ ,డాక్టర్ దేవ్ కుమార్,డాక్టర్ పి.ఓంకార్ శ్రీపాల్, కవిత , షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ ,బి. సూర్యనారాయణ ,కానిస్టేబుల్ ఎన్. రాంరెడ్డి తదితరులు హాజరైనారు.

---

# బాలల గుర్తింపును వెల్లడి చేయడం నిషేధం

**-ఏదైనా సంఘటన లో బాధిత అమ్మాయి పేరు మరియు వారి యొక్క కుటుంబ వివరాలను పేపర్ లో ప్రచురించకూడదు**
**-డాక్టర్ ఎస్.నాగవేణి, ఛైర్పర్సన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ**



**తరంగాలు /మహబూబాబాద్/**
సెక్షన్ 74 జే జే యాక్ట్ 2015, ప్రకారం 0-18 సంవత్సరాలు ఉన్న బాధిత పిల్లల పేర్లు మరియు వారి యొక్క కుటుంబ వివరాలను తెలియపరచకూడదు, కానీ కొన్ని పత్రికల్లో ప్రచురించడం జరుగుతుంది, తమరికి విన్నపం ఏమనగా పిల్లల యొక్క వ్యక్తి గత వివరాల గోప్యతకు బంగం కలిగించ కూడదు ఒక వేల అలా చేసిన యెడల వారిపై సెక్షన్ 74 జే జే యాక్ట్ 2015 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి, చట్టంతో నివేదించబడిన బాలల గురించి కానీ, లేక పోషణ, సంరక్షణ అవసరమైన బాలల్ని గురించి కానీ, ఒక నేరానికి గురై లేదా నేరానికి సాక్షిగా ఉన్న వారి గురించి కానీ వారికి సంబంధించిన ఏ విచారణ లేక పరిశోధన లేఖ న్యాయ ప్రక్రియల సందర్భంలోనూ వారి పేరును చిరునామాలు, లేక పాఠశాల లేదా బాలలను గుర్తించేందుకు అవకాశం ఉన్న ఏ విషయంలోఐనా ఏ వార్త పత్రిక, ఛానల్, కి గాని మరే ఇతర సమాచార రూపంలో గాని అందజేయడం బాలల ఫోటోలు ఆ కాలానికి అమలులో ఉన్న ఏ చట్టం క్రింద అయినా ఇవ్వడం పూర్తిగా నిషేధం, ఏదైనా కేసు విషయం పరిష్కరించి మూసివేసిన తరువాత క్లియరెన్స్ సర్టిఫికెట్ విషయంలో కానీ లేదా ఇతరత్రా విషయాల్లో గాని పోలీసు వారు ఆ కేసుకు సంబంధించి ఏ రికార్డును వెల్లడించకూడదు, సదరు అంశాలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా గరిష్టంగా ఆరు నెలల కాలం వరకు పొడిగించగల జైలు శిక్ష రెండు లక్షల రూపాయల వరకు జరిమానా పొందేందుకు అర్హుడు, కావున ఎలక్ట్రానిక్ అండ్ ప్రింటింగ్ మీడియా వారికి తెలుజేయునది బాధిత పిల్లల వివరాలను ఫోటోలను పేపర్ లో ప్రచురించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును.

---

## మెదక్ సీటును రేవంత్‌కు గిఫ్ట్‌గా ఇప్పిస్తా

**-పటాన్‌చెరు సమీక్షలో మంత్రి కొండా సురేఖ**



**తరంగాలు/హైదరాబాద్,**
మెదక్ పార్లమెంటు స్థానాన్ని గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మెదక్ సెగ్మెంట్ ఇంచార్జి,మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరులో పార్టీ కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశంచేశారు. మెదక్ లోక్ సభ కాంగ్రెస్ అభర్థి నీలం మధును గెలిపించడానికి కార్యకర్తలు,నియోజకవర్గ ఇంచార్జీలు కష్టపడాలన్నారు కొండా సురేఖ. కొత్తగా వస్తున్న నేతలను సైతం చేర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పాత నేతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. మరోవైపు మాజీమంత్రి కేటీఆర్ పంపిస్తానన్న లీగల్ నోటీసులపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. తనకైతే ఏ నోటీసులూ రాలేదన్నారు. మనది ప్రజాస్వామ్య దేశం. మాట్లాడే హక్కు ఉంది. ఆయన చెప్పినదానికి నేను కౌంటర్ మాట్లాడా. అది ఆయనకు బాధ కలిగిస్తే ఏం చేస్తాడో చేసుకోనివ్వండి అని అన్నారు. తర్వాత మేమేం చేయాలో అది చేస్తామని.. తాను ఏదైనా ఓపెన్ గా మాట్లాడతానని చెప్పారు. కేటీఆర్ నోరు దగ్గర పెట్టుకోవడం మంచిది అని చెప్పా అంతేనని ఆమె వివరించారు

## అంకుర్ సీడ్స్ వారి మొక్కజొన్న భాస్కర్ రైతు క్షేత్ర ప్రదర్శన




**తరంగాలు/ఇనుగుర్తి/**
బుధవారం ఇనుగుర్తి గ్రామంలో రైతు సింగం రమేష్ చేను వద్ద చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన రైతులు మొక్కజొన్న చేనును చూడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ టి ఎస్ ఎం నాగేంద్రబాబు మాట్లాడుతూ ఈ విత్తనం రైతులకు మేలు రకం కలుగుతుంది పొడవుగా వస్తుంది కలరు బాగా ఉంటుంది మార్కెట్లో రేటు ఎక్కువగా పడుతుంది ఎత్తు పెరగదు మరియు గాలికి వానకు అడ్డం పడదు చాలా మంచి విత్తనం భాస్కర్ అని చెప్పారు రైతులు కూడా ఈ విత్తనం చాలా లాభం చేకూరుస్తుంది అన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ నాగేంద్ర ఏజెన్సీ వరంగల్ డీలర్ రాము కంపెనీ ప్రతినిధులు రాపాక శ్రీనివాస్ గండి శ్రీనివాస్ మహమ్మద్ పాషా రాజేందర్ రాజు మరియు రైతులు కొట్టం మహేందర్ బుచ్చిరెడ్డి నరసయ్య రైతులు పాల్గొన్నారు.

---

## మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త గా

**-పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ....**



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్**
:రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నీ సమాయత్తపరిచెందుకు అసెంబ్లీ నియజకవర్గాల వారిగా, పీసీసీ తెలంగాణ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించింది. అందులో భాగంగా మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సమన్వయ కర్త గా పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ నీ నియమించినట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలియజేశారు.

## తీహార్ జైలు నుంచి సంజయ్ సింగ్ విడుదల

(మొదటి తరువాయి)

సంబరాలు చేసుకునే సమయం కాదని, ఇది కష్టపడాల్సిన సమయం అని తెలిపారు. గతేడాది అక్టోబర్ లో సంజయ్ సింగ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. జైలు నుంచి విడుదలైన సంజయ్ సింగ్ నేరుగా కేజీవ్రాల్ ఇంటికి వెళ్లి ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ భార్య సునీతను కలుసుకుని ఆమె ఆశీర్వాదం తీసుకోనున్నారు. ఆ తర్వాత ఆయన ఆప్ కార్యాలయానికి వెళ్లి అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆప్ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లతో సహా అగ్రనేతలు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఆప్‌కి సంజయ్ సింగ్‌కు బెయిల్ కాస్త ఉపశమనం కలిగించిందని చెప్పాలి. కేజీవ్రాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్ట్ చేసింది. ఏప్రిల్ 15 వరకు ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

## బొల్లె అంకుస్ కు నివాళులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బొల్లె సాంబయ్య తండ్రి బొల్లె అంకుస్ దశదినము కర్మ సందర్భంగా బుధవారం డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. హన్మకొండ జిల్లా నడికుడ మండలం పులిగిల్ల గ్రామంలో అంకుస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం సాంబయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంకుష్ కుటుంబ సభ్యుల పరమర్శించిన వారిలో మాజి పీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అడుప మహేష్, బీజేపీ నాయకుడు ముదుసు నరసింహ కాంగ్రెస్ నాయకుడు ఈర్ల రాజేందర్, రిపోర్టర్ భావండ్లపల్లి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులను సన్మానించిన మంద కృష్ణ మాదిగ



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ బార్ అసోసియేషన్ లో నూతనంగా ఎన్నికైన కమిటీలో అత్యధిక మెజారిటీతో గెలిచిన కార్యవర్గ సభ్యులు (ఈసీ మెంబర్ ) పెండ్యాల అనిల్ కుమార్ ని, లేడీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కే గోపిక రాణి ని బుధవారం రోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగ శాలువాల తో సన్మానించి అభినందించడం జరిగింది..తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి పెండ్యాల అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంయల్యఫ్ జిల్లా అధ్యక్షులు కొంగర పూర్ణ చందర్, సీనియర్ న్యాయవాదులు ఆర్ అమృతరావ్, న్యాయవాదులు సన్నీ కుమార్, చంద్రకాంత్, అరుణ్, సాగర్, పాల్గొన్నారు.ం

## బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**-కాంగ్రెస్ నాయకులు సాయిలి ప్రభాకర్, దౌడు భరత్**



**తరంగాలు /సంగెం**
ఇటీవల లాయర్స్ బార్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తీగల జీవన్ ని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ గీసుగొండ ఎం.పీ.టీ.సీ దౌడు. భరత్ శుభాకాంక్షలు తెలిపి మున్ముందు రాబోయే రోజుల్లో ఉన్నతమైన అసోసియేషన్ రాష్ట్ర పదవులు చేపట్టాలని కోరారు అదేవిధంగా అసోసియేషన్ కార్యదర్శి ముధసర్ అహ్మద్ ని కోశాధికారి శంకరాచారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## తండాలో హెల్త్ క్యాంప్



**తరంగాలు/కేసముద్రం/**
బుధవారం హెల్త్ క్యాంప్ ఇంటికన్నే సబ్ సెంటర్ పరిధిలోని విలేజ్ జిల్లేడు తండా లో జ్వరల తీవ్రత వలన ఇంటింటి సర్వే నిర్వహించినాము, జ్వరాలు ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించనాము పైరత్నమ్ స్ప్రేయింగ్ చేయించినాము , ఈ కార్యక్రమంలో డాక్టర్.సుదీర్ రెడ్డి పి ఓ ఎన్ సి వి బి డి సి మరియు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .నంభి కిషోర్ గోపీచంద్ ఎస్ యు ఓ పురుషోత్తం హెచ్ ఈ , జనార్ధన్ చారీ ఎం పి హెచ్ ఎస్పాల్గోన్నారు.

# అవును నేను పశుపతినే

**-రాష్ట్రాన్ని కాపాడే శివుడి అవతారమెత్తా**
**-కొత్తకోటలో ప్రజాగళం సభలో చంద్రబాబు ఎదురుదాడి**



**తరంగాలు-కోనసీమ,**
ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి.. పూర్వవైభవం రావాలన్నదే మా లక్ష్యం అని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే తెదేపా-జనసేన-భాజపా కలిసి కూటమిగా ప్రజల ముందుకొచ్చాయని చంద్రబాబు నాయుడు అన్నారు. కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్న ఆయన.. కొత్తపేటలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో పాల్గొని ప్రసంగించారు. ఇటీవల జగన్ మాట్లాడుతూ.. నన్ను పశుపతి అని విమర్శించారు. దానికి అర్థం ప్రపంచాన్ని కాపాడే శివుడు. అందుకే నేను శివుడి అవతారమెత్తాను. విషాన్ని గొంతులో పెట్టుకొని శివుడు ప్రపంచాన్ని కాపాడితే.. నన్ను, నా కుటుంబాన్ని, పవన్ కల్యాణ్‌ను ఎంత ఇబ్బంది పెట్టినా, వేధించినా రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి భరించాం అన్నారు. ప్రశాంతతకు మారుపేరు కోనసీమ.. ఎప్పుడైనా ఇక్కడ హింస జరిగిందా? కానీ, ఇప్పుడు రాష్ట్రమంతా ఎక్కడా చూసినా కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులే జరుగుతున్నాయి. మద్యం నిషేధించిన తర్వాతే ఓట్లు అడుగుతానని జగన్ అన్నారు. ఆ పని చేశారా? మద్య నిషేధం చేయకపోతే వైకాపాకు ఓట్లు అడిగే హక్కు లేదు. బాబాయ్‌ను గొడ్డలితో చంపి సానుభూతితో గెలిచిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా? వాలంటీరు వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. వారు రాజకీయం చేయడానికి నేను వ్యతిరేకం. వాలంటీర్లంతా తటస్థంగా ఉండాలి. వారికి న్యాయం చేస్తాం. ప్రతిపక్షాలపై బురద జల్లేందుకు పింఛన్లు ఇవ్వకుండా చేశారు. అధికారులు ఒక్క నెల కూడా ఇంటి వద్ద పింఛన్లు ఇవ్వలేరా? పింఛను డబ్బులు వచ్చే వరకు వృద్ధులు, దివ్యాంగులకు పార్టీ శ్రేణులు అండగా ఉండాలి. వైకాపా హయాంలో వ్యవసాయం, నీటిపారుదల, ఆక్వా రంగాలు కుప్పకూలాయి. వాటిని కాపాడే బాధ్యత తీసుకుంటాం. అధికారంలోకి వచ్చాక ఎస్సీల కోసం సబ్‌ప÷-లాన్ అమలు చేసి వృద్ధిలోకి తీసుకొస్తాం. మాదిగ వర్గానికి ఒక ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తాంఅని చంద్రబాబు అన్నారు.

# మరిపెడ మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా రియాజ్ పాష,**
**-ప్రధానకార్యదర్శిగా వీరాంజి.**







**తరంగాలు/మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ జర్నలిస్టులు, ఎన్నికల అబ్జర్వర్లు శ్రీరంగం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీశైలం తెలిపారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య(సాక్షి), అధ్యక్షుడు మహ్మద్ రియాజ్ పాషా(స్పాట్ వాయిస్), ప్రధాన కార్యదర్శి రాంపెల్లి విరాంజి (ఎన్ టీవీ) ఉపాధ్యక్షులు బోడ నాగేందర్(వార్త), మూడ్ శ్రీ కుమార్(నిజం), సహాయ కార్యదర్శులు ఎం. మహేందర్(స్వతంత్ర), షేక్ షానవాజ్(గౌతమ్), మాలోత్ తిరుపతి(సూర్య), ట్రెజరర్ మచ్చ రాజేష్(వెలుగు), ఆర్గనైజింగ్ సెక్రటరీ జిన్నా లచ్చయ్య(నవతెలంగాణ), సహాయకార్యదర్శిగా పోతుల గోవర్ధన్(మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా ఎం సంజీవ(రాజ్ న్యూస్), బోడ శ్రీను(జ్యోతి), బోడపట్ల వెంకన్న(వాస్తవం), వీవీ నర్సింహారెడ్డి(లోకల్), బీఎస్ రాజు(కాకతీయ), కే సాయికుమార్(పల్లెవాణి) కమిటీ గౌరవ సలహాదారులుగా శ్రీరంగం శ్రీనివాస్(ఈనాడు), గాడిపల్లి శ్రీశైలం(ఆంధ్రజ్యోతి), పి.వేణుగోపాల్ (సాక్షి రూరల్), షేక్ సత్తార్ పాషా( వరంగల్ వాయిస్), గంధసిరి రవి (ముద్ర), భర్తారపు వెంకటమల్లేషం(ప్రజాతంత్ర) ఎన్నికైనట్లు ఎన్నికల అబ్జర్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహ్మద్ రియాజ్ పాషా మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తాననని, సమస్యల సాధనకు, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు షేక్ అక్తర్ పాష, వంకాయలపాటి తిరుమలరావు, ఐ రాజేష్, ఆర్ వెంకటేశ్వర్లు, ఉమేష్, మహిబాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా వైసిపి కి గట్టి షాక్

**-రాజీనామా చేసిన కేంద్రమాజీమంత్రి కిల్లి కృపారాణి**
**-కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం**

**తరంగాలు-శ్రీకాకుళం,**
ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శ్రీకాకుళం జిల్లా వైసిపికి గట్టి షాక్ తగిలింది..ఆపార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పార్టీకి రాజీనామా చేశారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసినా తగిన గుర్తింపు లేని కారణంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం శ్రీకాకుళం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. పార్టీలో తనను అడుగడుగున అవమానాలకు గురిచేశారనీ,టెక్కలి నియోజకవర్గంలో తనని అణచి వేసేందుకు కుట్రలు పన్నారని కృపారాణి ఆరోపించారు. జగన్ ఓదార్పు యాత్ర సమయంలో కాంగ్రెస్ హైకమాండ్ ఆజ్ఞలు సైతం కాదని జగన్ కు అండగా నిలబడ్డాననీ అలాంటి నాకు పార్టీలో సరైన స్థానం గుర్తింపు లేకపోవడం తో పార్టీని విడనాడల్సి వచ్చిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టెక్కలి అసెంబ్లీ నియజకవర్గం నుండి పోటీ చేసి తానేంటో నిరూపిస్తానని సవాల్ విసిరారు. తనకు గౌరవం ఇచ్చే పార్టీలో చేరుతానని స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి టీడీపీ దిగ్గజ నేత ఎర్రన్నాయుడుని ఓడించారు. ఆమెకు నాటి యూపీయే



ప్రభుత్వంలో కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పదవి కూడా దక్కింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లా వైసీపీ అధ్యక్షురాలిగా ఆమె పనిచేశారు. ఆమె రాజ్యసభ సీటు ఆశించారు. కానీ దక్కలేదు. తరవాత మంత్రిగా ఉన్న ధర్మాన కృష్ణదాస్ పదవిని తొలగించి.. జిల్లాఅధ్యక్ష పదవిని ఇచ్చారు. ఈ కారణంగా కిల్లి కృపారాణికి ఆ పదవి కూడా దూరమయింది. ఆమె టెక్కలి అసెంబ్లీ సీటు కోరుకున్నారని ప్రచారంలో ఉంది. కానీ ఆమెను శ్రీకాకుళం ఎంపీ సీటు నుంచి పోటీ చేయించాలని భావించారు. మరి ఏమైందో తెలియదు శ్రీకాకుళం ఎంపీ, టెక్కలి ఎమ్మెల్యే టికెట్ ఆమెకు ఇవ్వలేదు. దాంతో ఆమె వైసీపీ కార్యకలాపాలకు పూర్తిగా దూరం అయ్యారు. తీవ్ర అసంతృప్తికి లోను అయిన కిల్లి కృపారాణి టీడీపీ వైపు వెళ్తారన్న ప్రచారం జరిగింది. చివరికి కాంగ్రెస్ లో చేరితే బెటర్ అని ఆమె నిర్ణయించుకున్నారు అని అంటున్నారు. ఇటీవల ఆమె హైదరాబాద్ , ఢిల్లీ వెళ్లారని కాంగ్రెస్ పెద్దలతో చర్చల జరిపినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున శ్రీకాకుళం ఎంపీ సీటులో ఆమె పోటీ చేసే అవకాశం ఉంది. ఆమె కుమారుడు అసెంబ్లీకి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. తనకు వైసీపీలో తీవ్ర అవమానం, అన్యాయం జరిగాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని రాజీనామా లేఖలో తెలిపేరు కృపారాణి. గతంలో క్యాబినెట్ స్థాయి పదవి ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పార్టీ అధ్యక్ష పదవి ఎందుకు ఇచ్చారో, మళ్లీ ఎందుకు తొలగించారో తెలియదని అన్నారు. తనకు పార్టీకంటే గౌరవం ముఖ్యమని, గౌరవం ఎక్కడ దొరుకుతుందో అక్కడికే వెళ్తానని అన్నారు. 2019 ఎన్నికల్లో శ్రీకాకుళం నుండి ఎంపీ సీటు ఆశించిన కృపారాణికి టికెట్ దక్కలేదు. అయితే, ఈ ఎన్నికల్లో అయినా తనకు టికెట్ దక్కుతుందని ఆశించిన కృపారాణి టికెట్ దక్కకపోవడంతో ఈ నిర్ణయానికి వచ్చారు. త్వరలోనే కృపారాణి తన సొంత పార్టీ కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని సాక్షి విలేకర్ ఆత్మకూరి రాధాకృష్ణ తల్లి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. మంత్రి ఎర్రబెల్లి అందుబాటులో లేకపోవడంతో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పంచాయతీ రాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మార్గం బిక్షపతి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొమండ్ల.ఏలేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ.

కుమారస్వామి, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి,పులి సుజాత రఘు,భూక్య అనిత శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిల్వర్ కుమార స్వామి,కంజార్ల.రవి, ఎండి.రహీం,డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్, సింగరబోయిన రాజశేఖర్,నాయకులు పిట్టల.రాజు,కంజర్ల మహేష్,సిలువేలు రాజు,గడ్డం కుమార్ స్వామి,కొండేటి మాధవ్,దేవస్థాన డైరెక్టర్ లక్ష్మణ్,రైతు కన్వీనర్ గుడికందుల నరసయ్య,సాయిలు, కొండేటి భాస్కర్,మేడ అజయ్,నందిపాక భాస్కర్,జాగిల వీరస్వామి,భూక్యా.రాము తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల పనులు ఏప్రిల్ 15లోగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో: ఖమ్మం : పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు,అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్ల ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి




పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, వ్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతుల్లాగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోషపడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించిన

**-ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన సాక్షి పత్రిక విలేకరి ఆత్మకూరు రాధకృష్ణ ,వెంకటేశ్వర్లు తల్లి ఆత్మకూరు రాజమణి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు రాజమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేంద్రరావు, వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైసా సురేష్ , మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కౌనిల్సర్ సుధీర్ తుమ్మల రవీందర్, మాజీ కౌనిల్సర్ శ్రీలత, టిపిపిసి మాజీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు వర్ధన్నపేట మాజీ జడ్పీటీసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, అఫ్సర్, చింత ప్రకాష్ తో టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌పై అవాకులు చవాకులు మానాలి

**-ఫోన్ ట్యాపింగ్‌లో చట్ట ప్రకారమే చర్యలు**
**-ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతాం**
**-మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**



**తరంగాలు హైదరాబాద్,**
ఫోన్ ట్యాపింగ్ అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఫోట్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకి వస్తారన్నారు. అందరి ఫోన్‌లు ట్యాప్ చేశారని.. విచారణలో అన్నీ బయటకు వస్తాయని తెలిపారు. కేటీఆర్ నోటీసులు ఇచ్చుకుంటే ఇచ్చుకో అని అన్నారు. తాము పద్ధతి ప్రకారం పనిచేస్తామన్నారు. మిషన్ భగీరథ తప్పుడు స్కీం అని వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన వాటర్ మేకానిజం కంటిన్యూ చేయొద్దని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తప్పు అని అన్నారు. తమ ప్రభుత్వం గురించి కేటీఆర్ రైతులను అడిగితే తెలుస్తుందని.. తాము ఏం చేస్తామో సంవత్సరంలో చేసి చూపిస్తామన్నారు. రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌లో రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి రైతును మోసం చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో నాటి సీఎం, వ్యవసాయ మంత్రికి రైతుల కోసం ఎన్ని విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వర్షాలుపడలేదని.. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చిందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది కోసం బీఆర్ఎస్ హడావిడి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు.

# మల్కాజిగిరికి రేవంత్ చేసిందేమీ లేదు

**కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునుగుతాం**

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**తరంగాలు/హైదరాబాద్,**
మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందిన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి అభివృద్ధికి చేసిందేమిలేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు పని చేసే వారిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే చేసిందేమీ లేదన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధి వినాయక్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెపుతారన్నారు. మహిళలకు ఇస్తానన్నా గృహలక్ష్మి హామిని తుంగలో తొక్కారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దర్శనం శాకయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా, సీనియర్ నాయకులు మందడి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకురాళ్లు, కాలనీ, బస్తీల అసోసియేషన్ సభ్యులు స్థానికులు హాజరయ్యారు.

# రాజకీయ దుమారం రేపుతున్న పెన్షన్ల పంపిణీ

**-చంద్రబాబు తీరువల్లే ఈ దురవస్థ ఏర్పడింది**
**-వలంటీర్లపై ఇసికి ఫిర్యాదు చేయడంతోనే సమస్య**
**-మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని**



**తరంగాలు-అమరావతి,**
ఏపీలో ఇంటింటికీ పెన్షన్ పంపిణీ రద్దు అంశం రద్దు రాజకీయ దుమారం రేపుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా వాలంటీర్ల ద్వారా పెన్షన్, ఇతర ప్రభుత్వ పథకాల పంపిణీ రద్దు చేయాలంటూ విపక్షాలు చేసిన ఫిర్యాదు మేరకు ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. పెన్షన్ పంపిణీ కోసం ప్రత్యామ్నాయాలు వాడుకోవాలన్న ఈసీ సూచనతో ప్రభుత్వం సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ ప్రారంభించింది. అయితే, చాలా చోట్ల పెన్షన్ పంపిణీలో జాప్యం అవుతుండటంతో వృద్దులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు మీద మాజీ మంత్రి పేర్ని నాని ఘాటైన విమర్శలు చేశారు. చంద్రబాబుకు పేదల మీద ప్రేమ ఇప్పుడొచ్చిందా అని ప్రశ్నించారు. వృద్దులు, వికలాంగులకు పెన్షన్ అందకుండా అడ్డుకున్న చంద్రబాబు ఇప్పుడు సచివాలయ సిబ్బందిని వాడుకొమ్మని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాడని, ఒకప్పుడు సచివాలయ ఉద్యోగాలు అసలు ప్రభుత్వ ఉద్యోగాలే కాదన్న చంద్రబాబు ఇప్పుడు పెన్షన్ పంపిణీ కోసం వారిని వాడుకొమ్మని ఎలా చెబుతారని ప్రశ్నించారు. వాలంటీర్ వ్యవస్థ నోరు పారేసుకున్న చంద్రబాబు ఇప్పుడు వాలంటీర్ వ్యవస్థను అడ్డుకోవద్దని ఈసీకి లేఖ ఎలా రాస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో ఎన్నికలకు పసుపు కుంకుమ డబ్బులు పంచుతుంటే తాము అడ్డుకోలేదని, జన్మ భూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు డబ్బులు పంచినా కూడా అడ్డుకోలేదని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పెన్షన్లపై దొంగ నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు పేదలపై ప్రేమ ఇప్పుడొచ్చిందా అని మండిపడ్డారు. గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టారని విమర్శించారు. బాబు ఏనాడు సచివాలయం గుమ్మం తొక్కలేదని దుయ్యబట్టారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు ఇచ్చిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని కొనియాడారు. 2019 ఎన్నికల సమయంలో రైతుకు జన్మభూమి కమిటీ ద్వారా డబ్బులు పంచుతున్నా తాము అడ్డుకోలేదన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు పంచుకున్నారని ప్రస్తావించారు. పసుపు కుంకుమ పేరుతో డబ్బులు వేసినా ఆపాలని తాము ఈసీకి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. ఇప్పుడు ఈసీ దగ్గర పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. తాము ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఇన్నాళ్లు ఆరోపించారని.. ఇప్పుడు లక్షా 60 వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని వాళ్లే చెబుతున్నారని అన్నారు. మరి ఈ సచివాలయ ఉద్యోగులంతా ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్న పాపపు నోళ్లతోనే లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పాల్సి వచ్చిందని పేర్కొన్నారు.వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2 లక్షల మందికి పైగా ఉద్యోగాలిచ్చారని పేర్ని నాని తెలిపారు. జగన్ ప్రభుత్వంలోనే యువతకు లంచాలు లేకుండా ఉద్యోగాలు వచ్చాయన్నారు. చంద్రబాబు సిగ్గు లేకుండా జగన్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల పరిపాలన చూసి ఓటేస్తారా లేక చివరి 2 నెలలు పెన్షన్లు ఎవరిచ్చారో చూసి ఓటేస్తారా అని మండిపడ్డారు.

# నామను గెలిపించి, పార్లమెంట్ కు పంపిద్దాం

**-కసి తో పని చేసి నామను గెలిపించాలి**
**-నామ ను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలుద్దాం**
**-ప్రజలు గోస పడుతున్నారు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
బోనకల్ మండలం జానకీపురంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశంలో నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర, లింగాల కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. మోసపోయామని ఇప్పుడు ప్రజలు గోస పడుతున్నారనీ వారి ఆలోచనలతో ఏకీభవించి, కసి తో పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బోనకల్ మండలం జానకీపురం గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు.నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల జాసే ఉంటుందని అన్నారు. మళ్లీ మూడోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు.కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాదించానని చెప్పారు.కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన తెలంగాణ ఎంపీలు ఏనాడు రాష్ట్రం గురించి మాట్లాడిన సందర్భం లేదన్నారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహరులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైన్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. జిల్లా లో జరిగిన ప్రతి అభివృద్ధి లో నామ ముద్ర ఉంటుందని స్పష్టం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలొనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు.రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను.గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు.కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని, బోనకల్ మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. నామ గెలిస్తేనే తెలంగాణ ప్రజల హక్కులు కోసం, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు , ఇతర సమస్యలు సాదించడానికి,పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.నామ గెలిస్తేనే తెలంగాణ బిడ్డల ప్రయోజనాలు నెరవేరుతాయని మధు అన్నారు.రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ నామ గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నామను గెలిపించి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి, వాత పెట్టబోతున్నారని అన్నారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు.జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ కష్టకాలంలో నామను మంచి మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అందరూ సమైఖ్య గా కలిసి పని చేసి, నామ కు మెజార్టీ తీసుకురావాలన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బంధం శ్రీనివాసరావు, బాణోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, జంగా రవి, గద్దల వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు , తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ను పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంతోపాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5 కే రన్ నిర్వహించారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి జండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ఈ 5కే రన్ సాగింది.వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరునికి సమాన విలువ కలిగిన ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పిం చిందని, ఎన్నికల్లో వయస్సు అర్హత, ఓటరు జాబి తాలో పేరు గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు. పోలింగ్ శాతం పెంచేం దుకు కళాజాత, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో అర్హులైన వారందరు ఓటు హక్కు వినియోగించుకోవాలి అన్నారు.ఎన్నికల నేపథ్యంలో స్వీప్‌లో భాగంగా వాక్ టూ పోలింగ్ బూత్, ఓటు వినియోగం, ప్రాముఖ్యత తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2024, ఏప్రిల్ 1 వరకు 18 ఏళ్లు నిండిన వారంతా ఏప్రిల్ 15లోగా తమ వివరాలను నమోదు చేసుకొని నూతన ఓటరు కార్డు పొందాలని కోరారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, ఏ ఆర్ ఓ కాశయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా యువజన మరియు క్రీడలు శాఖ అధికారి పరందామరెడ్డి, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, తూనికలు మరియు కొలతల శాఖ అధికారి మనోహర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్య, ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, యువతి,యువకులు తదితరులు పాల్గొన్నారు




# 5నుంచి షర్మిల ఎన్నికల ప్రచారం



**తరంగాలు -కడప,**
ఈ నెల 5వ తేదీన నుంచే ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సొంత గడ్డ కడప నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా కడప జిల్లాలో ఎనిమిది రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్నారు. జిల్లాలోని అన్ని మండలాల ప్రజలతో కలిసే విధంగా ఈ షెడ్యూల్ ఉంది. కడప లోక్‌సభ స్థానం నుంచి వైఎస్ షర్మిల పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. వైఎస్ షర్మిల కడప షెడ్యూల్: 6వ తేదీ: కాశీనాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి. కోడూరు, గోపవరం 7వ తేదీ: బద్వేల్, అట్లూరు, కడప 8వ తేదీ: దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, మైదుకూరు, బి. మఠం 9వ తేదీ: కమలాపురం, వల్లూరు చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయిని పల్లి 10వ తేదీ: చక్రాయపేట, వేంపల్లి, వేముల, పులివెందుల, సింహాద్రిపురం, లింగాల 11వ తేదీ: తొండూరు, ఎర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, మైలవరం 12వ తేదీ: జమ్మలమడుగు, పెద్దముడియం, ప్రొద్దుటూరు, రాజుపాలెం

# పెన్షన్‌దారులకు నరకం చూపిస్తున్న వైకాపా

**-ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతర్**
**-టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**




**తరంగాలు/అమరావతి,**
ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రభుత్వం పాటించకుండా పెన్షన్ దారులను సచివాలయంకు వచ్చి పెన్షన్ తీసుకోవాలని చెప్పడం దుర్మార్గమైన రాజకీయ కుట్ర అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఎన్నికల కమిషన్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బుధవారం లేఖ రాశారు. పేదలపై ప్రభుత్వం కక్ష అని.. దీనికి అధికారులు వత్తాసు పలకడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికీ నగదు సచివాలయంలోకి అందలేదన్నారు. వైసీపీ కార్యకర్తలు మంచంపై వృద్ధులను మోసుకువస్తూ.. ఈసీ ఆదేశాలను ధిక్కరిస్తుంటే అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే నగదు విడుదల చేసి ఇళ్ళ వద్ద పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తోందన్నారు. లబ్దిదారులకు జరిగే కష్ట నష్టాలకు ప్రభుత్వానిదే భాధ్యత అని వర్ల రామయ్య అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో రాష్ట్రంలో రామ రాజ్యం వస్తుందని.. జగన్ పాలన రావణ రాజ్యానికి ప్రతీక అని వర్ల రామయ్య ఆక్షేపించారు. సీఎం జగన్ పాలన అప్రజాస్వామికం అని.. రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. 'చంద్రబాబు నాయుడితోనే రామరాజ్యం సాధ్యమని ప్రజలు నమ్మి గెలిపించాలనుకుంటున్నారు. అందుకే జగన్ రెడ్డి అడ్డదారులు తొక్కైనా అధికారంలోకి రావాలని కుట్రలు చేస్తున్నాడు. వైసీపీ నేతలు ఓటర్లకు పంచే గిఫ్టులను ప్రలోభ పెట్టేందుకు శ్రీకాళహస్తి, రేణిగుంట విమానాశ్రయానికి దగ్గరలోని రెండు గోడౌన్‌లలో పెద్దఎత్తున నిల్వ చేశారు. అందులో రిస్ట్ వాచ్‌లు, కుక్కర్లు, గొడుగులు, చీరలు, హ్యాండ్ ఫ్యాన్లు లాంటి కోట్ల రూపాయల విలువైన బహుమతులు ఉన్నాయి. గోదాంలలో పెద్ద మొత్తంలో డబ్బులు దాచిపెట్టారు. ఈ వ్యవహారంపై టీడీపీ నాయకులు సీఈసీకి, ఎస్ఈసీకి, ఆర్ఓకు, సీవిజిల్‌లో సైతం పిర్యాదు చేశారు. అయినా సీవిజిల్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈసీ ఆశించిన స్థాయిలో పని చేయట్లేదు. ఎన్నికల అధికారులు ఆ గోడౌన్‌లను ఎందుకు సీజ్ చేయలేదన్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఏం చేస్తున్నారు? కొంతకాలంగా వందలాది మంది టీడీపీ కార్యకర్తలు ఆ గోడౌన్‌లను కాపాలా కాస్తున్నారు. పోలీసులు చేయాల్సిన పనిని మా కార్యకర్తలు చేస్తుంటే తిరిగి మమ్మల్నే బెదిరిస్తున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మా నేతలకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ఎన్నికల అధికారులు ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీ నేతలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇన్ని ఫిర్యాదులు చేసినా కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి స్పందించకపోవడం బాధాకరం' అని వర్ల రామయ్య అన్నారు.

# ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

**-ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు**




**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్రోలియం సంస్థలు, రైల్వేతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బీఆర్కే భవన్‌లో ఓటర్ అవేర్‌నెస్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. రైల్వే పెట్రోలియం సంస్థల్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిఘా విస్తృతం చేస్తామన్నారు సీఈఓ వికాస్ రాజ్. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపు, నిల్వలపై నిఘా పెంచాలని ఆర్డర్స్ పాస్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఆయన గతంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైల్వేతో పాటు పెట్రోలియం సంస్థల్లో ఓటరు అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈసీ అధికారులు తెలిపారు.

# ఎన్నికల కోడ్‌తో ఆగిన పథకాలు

**-ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లు అందచేత**
**-పినపాక సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్**



**తరంగాలు -భద్రాద్రి కొత్తగూడెం**
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అందువల్ల కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత సమయం పడుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని బలరాం నాయక్ అన్నారు. బుధవారం నాడు మణుగూరులో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికలపై దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల్లో ఐదు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ 10 ఏళ్లు అధికారంలో ఉన్న నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. పులుసుబొంత ప్రాజెక్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు పినపాక నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. మళ్లీ తనను ఎంపీగా గెలిపించాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గుండాలలో రెండు బొగ్గుబావులు, ఐటీసీలో చెప్పుల ఫ్యాక్టరీ కోసం కృషి చేస్తానని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని పోరిక బలరాం నాయక్ అన్నారు.

# కెటిఆర్ ఆలోచించి మాట్లాడాలి

**-అవాకులు చవాకులు పేలితే సహించం**
**-ఎవరి తాట తీస్తారో ముమ్ముందు తెలుస్తుంది**
**-తుక్కుగూడ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు**



హైదరాబాద్,
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు తుక్కుగూడలో కాంగ్రెస్ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ తమ ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పెలితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఎవరి తాటా ఎవరు తీస్తారో ముందు ముందు తెలుస్తుందని... మాదాక అవసరం లేదని ప్రజలే మీ తాటతీస్తారని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలిస్తున్నారని అన్నారు. తన ఫోన్‌తో పాటు తన సిబ్బంది, చివరకు డ్రైవర్ ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌ల వల్ల బీఆర్ఎస్ నేతలే రాజకీయ లబ్ది పొందారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడ రాజీవ్ గాంధీ సభా ప్రాంగణం నుంచి తెలంగాణ జనజాతర సభా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ ఈ సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని అన్నారు. జూన్ 6వ తేదీన రాహుల్ ప్రధానమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారనడానికి ఈ సభ సాక్ష్యంగా నిలవాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇవ్వని ఎన్నో హామీలు తెలంగాణలో అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం భద్రాచలంలో ప్రారంభించామన్నారు. తెలంగాణ పరిస్థితిపై శ్వేత పత్రం ద్వారా వివరాలు వెల్లడించా మన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లక్ష కోట్లు అవినీతి చేశారని మండిపడ్డారు. సీఎంఆర్ఎఫ్‌లో కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువు వచ్చింది అంటున్నారని వర్షాలు పడనిది కేసీఆర్ హయాంలోనేనని అన్నారు. ఈ సారి 56శాతం వర్షపాతం తక్కువగా నమోదైందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తక్కువ వర్ష పాతం నమోదైందని మీ అధికార పత్రికనే వార్తలు రాసిందని గుర్తుచేశారు. తెలంగాణలో 16? రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటాయన్నారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడే అధికారులు తాగు, సాగు నీటి కరువు రాబోతుందని నివేదికలు ఇచ్చారని చెప్పారు. రూ. 45 వేల కోట్లు ఖర్చుచేసి కట్టిన మిషన్ భగీరథ ఇప్పుడు ఎందుకు గ్రామాలకి నీళ్లు ఇవ్వలేకపోతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం లోపం వల్లే గోదావరి నీళ్లు కిందకు వదాల్లాల్సి వచ్చిందని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వని మీరు ఇప్పుడు ఎందుకు రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ చేయడానికి కేంద్రానికి అన్ని హక్కులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కేంద్రంలో బీజేపీ ఎందుకు దీనిపై యాక్షన్ తీసుకోట్లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో మోదీ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలకు సహకారం చేసేలా ఉందన్నారు. తమ మంత్రుల ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతుందన్నారు. ట్యాపింగ్ అంశంలో కేంద్రం ఎందుకు విచారణ చేయట్లేదని ప్రశ్నించారు. 3మెన్ కమిటీ నీటి కరువుపై బీఆర్ఎస్ హయాంలోనిదేనని ముందే చెప్పిందన్నారు. వర్షదేవుడిని వానలు పడనీయకుండా ఉండాలని తాము ఏమైనా పూజలు చేశామా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాత స్కీంలకి కలర్ వేసి బీఆర్ఎస్ వాడుకుందని శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు.

# బిజెపిలో చేరిన బాక్సర్ విజేందర్ సింగ్

**-దేశ అభివృద్ధి కోసమే అని వ్యాఖ్య**




**తరంగాలు - న్యూఢిల్లీ,**
లోక్‌సభ ఎన్నికల వేళ బాక్సర్ విజేందర్ సింగ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ నేతలు వినోద్ తావ్డే, రామ్‌వీర్ సింగ్ బిధూరి, రాజీవ్ బబ్బర్ సమక్షంలో బుధవారంనాడు పార్టీలో చేరారు. అనంతరం ఆయన ఒక ట్వీట్‌లో దేశ అభివృద్ధి, ప్రజాసేవ చేసేందుకు బీజేపీలో ఇవాళ చేరాను అని ప్రకటించారు. విజేందర్ సింగ్ హర్యానాలో రాజకీయ ప్రాధాన్యత కలిగిన జాట్ సామాజిక వర్గానికి చెందినవారు. విజేందర్ సింగ్ గతంలో కాంగ్రెస్ సభ్యుడిగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సౌత్ ఢిల్లీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే, బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి చేతిలో ఓటమి చవిచూశారు. కాంగ్రెస్ పార్టీ ఈసారి ఆయనను మధుర నియోజక వర్గం నుంచి ఎన్నికల బరిలోకి దింపాలనే ఆలోచనలో ఉందనే ప్రచారం ఇంతకుముందు జరిగింది. మధుర నుంచి బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ హేమమాలిని మరోసారి ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా,. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టినప్పుడు కూడా హర్యానాలోని కర్నల్‌లో ఆయనతో కలిసి విజేందర్ సింగ్ పాల్గొన్నారు. బాక్సింగ్ రంగలో దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిన విజేందర్ సింగ్ 2010లో ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.

# మోడీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

**-బిఆర్ఎస్ హయాంలోనే కరువు కాలం మొదలు**
**-బిఆర్ఎస్‌కు ఒక్కసీటూ రాదన్న మంత్రి ఉత్తమ్**




**తరంగాలు-సూర్యాపేట,**
ప్రధాని మోదీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని..మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్యం అనంతరం ఇలా జరగడం ఇదే ప్రథమమని అన్నారు. మరోసారి మోదీ అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎంలను జైలుకు పంపుతున్నారని, ప్రతిపక్షాలను దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార పక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. ఇకపోతే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని... వాళ్లకు సున్నా సీట్లంటూ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ మిగలదన్నారు. వారు ఎంతగా అవినీతికి పాల్పడ్డారో నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. 13 -14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికికి ప్రమాదం వచ్చిందని గుర్తించిన నేతలు కావాలనే కాంగ్రెస్‌పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటలు సప్లై , డిమాండ్ పెరిగినా విద్యుత్ కోతలు ఉండవన్నారు. కరువు బీఆర్ఎస్ హయాంలోనే మొదలైందన్నారు. జలాశయాల్లో నీళ్లు లేవని 2 జూలై 2023 నే గుర్తించారని.. పదేళ్ళలో మీరు చేయనివి తాము 100 రోజులో చేశామన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఫోన్ టాపింగ్ అస్త్రం ఉపయోగించారని విమర్శించారు. ఫోన్ టాప్పింగ్ కి పాల్పడి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తొలుత సమంతను వద్దనుకున్నా

## రంగస్థలంపై దర్శకుడు సుకుమార్



రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రంగస్థలం' టాలీవుడ్ రికార్డులను ఈ సినిమా తిరగరాసింది. చిట్టిబాబుగా రామ్ చరణ్, రామలక్ష్మిగా సమంత ఇద్దరూ వారి పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. అయితే, ఈ చిత్రంలో మొదట సమంతను వద్దనుకున్నారట సుకుమార్. ఎందుకు వద్దనుకున్నారో అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే ఆ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. రంగస్థలం'లో చరణ్ అద్భుతంగా నటించాడు. ఆ పాత్రలో అతడిని తప్ప మరొకరిని ఊహించుకోలేం. ఈ విషయం తనతోనూ చాలాసార్లు చెప్పాను. మొదట ఈ చిత్రంలో సమంతను తీసుకోవాలనుకోలేదు. కొత్త అమ్మాయి అయితే బాగుంటుందనుకున్నా. సినిమాలో హీరో, హీరోయిన్ ఇద్దరూ పెద్ద స్టార్స్ అయితే నేను సెట్‌లో మేనేజ్ చేయలేనేమో అనిపించింది. అందుకే రామ్ చరణ్ ఒక్కరు చాలు హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకుందాం అనుకున్నా. కానీ, సినిమా స్క్రిప్ట్ ప్రకారం మంచి ఆర్టిస్టు, తెలుగు వచ్చిన హీరోయిన్ కావాలి. సమంత అయితే పల్లెటూరి అమ్మాయి పాత్రకు సరిపోతుందని ఆమెను ఎంపిక చేశాను. షూటింగ్ సమయంలో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయాను. ప్రతీ సన్నివేశంలో ఆమె పలికించిన హావభావాలు అద్భుతం. అంత బాగా చేసింది. 'ఆ ఆడియో విడుదల కార్యక్రమంలోనూ నేను ఒక్కటే చెప్పా.. నేను సినిమాలు తీసినంతకాలం సమంతను తీసుకుంటూనే ఉంటానన్నా. 30 ఏళ్లు వస్తే ఆ వయసుకు తగ్గపాత్ర.. 40 వస్తే ఆ ఏజ్‌కు సరిపోయే పాత్ర.. ఇలా ఆమెకు ఎప్పుడూ అవకాశమివ్వాలని అనుకున్నాను. ఈ చిత్రంలో లిప్‌లాక్ సీన్ కూడా కథకు అవసరం కాబట్టే పెట్టాం. సినిమాను కళాత్మక దృష్టితో చూడాలి. మరోలా చూడడం పద్ధతి కాదు. సందర్భం వచ్చినప్పుడు ఒక అమ్మాయి.. అబ్బాయి చేయిపట్టుకోవడం ఎంత ముఖ్యమో.. ముద్దు పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. 2018 మార్చి 30న 'రంగస్థలం' విడుదలైంది. ఇందులో నటించిన అందరికీ మైలురాయిగా నిలిచింది.






## గీతాంజలి మళ్లీ వచ్చింది..ట్రైలర్ విడుదల

తెలుగు హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది . 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు.. ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ గమనిస్తే.. మొదటి పార్ట్‌లో లాగానే ఈ సినిమాలో కూడా శ్రీనివాస్ రెడ్డి దర్శకుడిగా నటిస్తుండగా.. హార్రర్ సినిమా తీద్దామని అంజలి, తన టీమ్‌తో కలిసి ఒక పాడుబడిన భవంతిలోకి వెళతారు. అయితే ఆ భవంతీలో షూటింగ్ జరుగుతుండగా.. వారికి దెయ్యాలు ఉన్నట్లు అనుకొని సంఘటనలు ఎదురవుతుంటాయి. అయితే ఆ ఇంట్లో ఉన్న మూడు దెయ్యాలు ఎక్కడివి.. వారికి ఏం జరిగింది. ఈ క్రమంలోనే అంజలి అండ్ టీమ్ ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. కామెడీ అండ్ హార్రర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## హీరామండి ప్రమోషన్స్‌లో సోనాక్షిసిన్హా మెరుపులు

బాలీవుడ్ నటుడు శత్రుఘ్నసిన్హా కూతురుగా దబాంగ్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది సోనాక్షి సినా . ఆ తర్వాత పలు హిట్ సినిమాల్లో నటించింది. రజినీకాంత్, సల్మాన్ ఖాన్, అక్షయ్‌కుమార్ లాంటి స్టార్ హీరోలతో నటించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ప్రస్తుతం హీరామండి నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో సాగే కథతో వస్తోన్న ఈ ప్రాజెక్ట్‌ను పాపులర్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్నారు. కాగా ప్రమోషనల్ ఈవెంట్‌లో సోనాక్షిసిన్హా కర్లీ హెయిర్‌తో పర్పుల్ అవుట్‌ఫిట్‌లో మెరిసింది. హీరామండి నుంచి విడుదల చేసిన సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. సోనాక్షిసిన్హా ఫొటోలకు చిరునవ్వులు చిందిస్తూ ఫోజులివ్వగా.. అక్కడ ఉన్న కెమెరామెన్లు క్లిక్ మనిపించారు. దీనికి సంబంధించిన విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సోనాక్షిసిన్హా ప్రస్తుతం బడే మియాన్ చోటే మియాన్ లో నటిస్తుండగా.. ఏప్రిల్ 10న విడుదల కానుంది. దీంతోపాటు మరో రెండు సినిమాల్లో నటిస్తోంది.



## ఎన్టీఆర్‌ను కలుసుకున్న విశ్వక్ సేన్

స్టార్ నటుడు ఎన్టీఆర్‌కు యువ హీరో మాస్‌కా దాస్ విశ్వక్ సేన్ అభిమాని అన్న విషయం తెలిసిందే. తారక్‌కు చిన్నప్పటినుంచే వీరాభిమాని అయిన విశ్వక్ సేన్.. తన సినిమాలతో మాస్ లో మంచి ఇమేజ్ ని సంపాదించుకుంటూ ముందుకు వెళ్తూనే, నందమూరి ఫ్యామిలీ ఆడియన్స్ అభిమానాన్ని కూడా అందుకుంటున్నారు. అయితే తాజాగా ఈ నటుడు ఎన్టీఆర్‌ను కలుసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలను విశ్వక్ సేన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. ఈ ఫొటోకు 'లవ్ యూ తారక్ అన్న' అంటూ రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నాడు. రెండు భాగాలుగా తెరకుక్కుతున్న ఈ చిత్రంనుంచి మొదటి పార్ట్ దసరా కానుకగా 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. మరోవైపు విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాలో నటిస్తుండగా ఈ చిత్రం ఏప్రిల్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఆమె మాటలు నాకు వెయ్యేనుగుల బలం

### సావిత్రిపై పుస్తకావిష్కరణలో చిరంజీవి



భవిష్యత్తులో మంచి నటుడివి అవుతావు' అని మెచ్చుకున్న నటి సావిత్రి మాట నాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని అగ్రనటుడు చిరంజీవి అన్నారు. మహానటి సావిత్రి సినీ ప్రస్థానంపై సంజయ్ కిషోర్ రచించిన పుస్తకం 'సావిత్రి క్లాసిక్స్' అగ్ర కథానాయకుడు చిరంజీవి మంగళవారం సాయంత్రం దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సావిత్రమ్మ గురించి నాకు తెలిసింది చాలా తక్కువ. ఆమెతో మంచి అనుబంధం ఉన్నందుకు గర్వపడుతున్నాను. 'పునాదిరాళ్లు'లో నాకు అవకాశం కాకతాళీయంగా వచ్చింది. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి కాకుండానే నటించా. ఆ సినిమా కోసం రాజమండ్రి వెళ్తున్నప్పుడు.. నువ్వు సావిత్రమ్మ సినిమాలో నటిస్తున్నావని చెప్పడంతో సంతోషపడ్డాను. చిత్రీకరణకు ముందు ఆమెను చూశాను. ఓసారి నేను డ్యాన్స్ చేస్తూ కిందపడ్డా. అయినా సరే ఆపలేదు. అది చూసిన ఆమె.. కొన్నేళ్ల తర్వాత 'ప్రేమ తరంగాలు' కోసం పనిచేశాం. ఆమె నాకు తల్లిగా నటించారు. ఆ తర్వాత ఆమెతో నటించే అవకాశం రాలేదు. కళ్లతోనే హావభావాలు పలికించే గొప్ప నటి. ప్రపంచంలో ఆమెలా మరెవ్వరూ చేయలేరు. మా నాన్న అభిమాన నటి. అనుక్షణం ఆమెను ఆరాధిస్తుంటా'అని చిరంజీవి అన్నారు. అనంతరం సావిత్రి కుమార్తె చాముండేశ్వరి మాట్లాడుతూ.. 'చిరంజీవి నాకు అన్నలాంటి వ్యక్తి. అమ్మకు ఒక పెద్ద కొడుకు ఉంటే ఏం చేస్తారో ఈరోజు ఆయన అదే చేశారు. పుస్తకావిష్కరణ నిమిత్తం కొన్ని రోజుల క్రితం ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశా. ఆయన ఇంట్లోనే పుస్తకం విడుదల చేద్దామని చెప్పా. కానీ, ఆయన మాత్రం ఫంక్షన్ చేయాలని ఎ÷–లాన్ చేశారు. ఇంతమంది సమక్షంలో దీనిని విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఇదే కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ పాల్గొన్నారు. సురేఖ అడిగిన పలు ప్రశ్నలకు చాముండేశ్వరి సమాధానమిచ్చారు. అమ్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే పలు చిత్రాలు, పుస్తకాలు వచ్చాయి. 'మహానటి' గొప్ప విజయాన్ని అందుకుంది.